ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 3 | మే | 2025 | పేజీలు: 4

## నీళ్లు రాక ఇబ్బంది పడుతున్న ప్రజలు



నాగిరెడ్డిపేట్, మే 2( ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామంలో పలు కాలనీవాసులు నీటి కష్టాలు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో బుడిగి జంగాల కాలనీలో గత నాలుగు రోజులుగా సరిపడా కుళాయి నీళ్లు రావడం లేదని,కాలనీలో ఉన్న జెట్ పంపు మోటార్ కాలిపోయిందని గతంలో సర్పంచ్ లు నీటి కష్టాలను గుర్తించి బోరువేసి జెట్ పంపును ఏర్పాటు చేయగా,ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో వట్టిపోయాయని, అధికారులు స్పందించి కాలనీకి నీళ్లను అందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# నకిలీ విత్తనాలతో రైతుల ఆవేదన

### ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్



రాజంపేట మే 2 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలో నకిలీ విత్తనాలు మరియు నాణ్యత లేని ఫర్టిలైజర్ల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. రబ్బి సీజన్‌లో నాణ్యమైన విత్తనాల కోసం ఫర్టిలైజర్ మరియు సీడ్ షాపులను ఆశ్రయించిన రైతులు, వ్యాపారుల కమిషన్ లాభాపేక్ష కారణంగా కల్తీ విత్తనాలను పొందారు. దీంతో, 90 రోజుల్లో చేతికి రావాల్సిన వరి పంట, నెల రోజుల ముందుగానే అసమానంగా పొట్ట, గింజ దశల్లో కనిపించి, మూడు రకాల దశల్లో విభజన జరిగింది. ఫలితంగా, వందల ఎకరాల్లో పంట పూర్తిగా నష్టపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రీతి కంపెనీకి చెందిన వరి విత్తనాలను షాపు యజమాని సిఫారసు చేయడంతో, రైతులు ఆ విత్తనాలను వందల ఎకరాల్లో విత్తారు. అయితే, పంట పొలంలో అసమాన పెరుగుదల కనిపించడంతో రైతులు షాపు యజమానిని నిలదీశారు. పరిహారం ఇప్పిస్తామని మొదట హామీ ఇచ్చిన యజమాని, తర్వాత మాట మార్చి రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితి కేవలం రాజంపేట మండలంతోనే పరిమితం కాకుండా, ఇతర మండలాల్లోనూ రైతులు ఇదే విధమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు.లిరైతుల ఆవేదన, అధికారుల నిర్లక్ష్యంలి నకిలీ విత్తనాలు మరియు నాణ్యత లేని పురుగు మందుల కారణంగా రైతులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. మధ్యతరగతి మరియు సన్నకారు రైతులు ఈ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట పొలాలను పరిశీలించి, నకిలీ విత్తనాలు సరఫరా చేసిన షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అయితే, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నకిలీ విత్తనాల వ్యాపారం పుట్టగొడుగుల్లా వ్యాపిస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లిప్రభుత్వ చర్యలపై ఆశలులి ..మిగతా 2లో



# భూములకు పరిహారం ఇప్పించండి

### ఎమ్మెల్సీ కవితను కోరిన మాజీ జెడ్పిటిసి

రామారెడ్డి మే 02 (ప్రజా జ్యోతి) సదాశివనగర్ మండలం లింగంపల్లి, ధర్మారావుపేట్, ఆమర్లబండ గ్రామాల రైతుల భూములు కాలేశ్వరం ప్రాజెక్టు కాలువలు నిర్మాణంలో కోల్పోయారని వారికి నష్టపరిహారం రాలేదని వెంటనే వాటికి సంబంధించిన నిధులను విడుదలయ్యే విధంగా ప్రయత్నించాలని మాజీ జెడ్పిటిసి పదివేల రాజేశ్వరరావు ఎమ్మెల్సీ కవితను కోరారు. ఈ విషయంలోసంబంధిత మంత్రి మరియు అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితను శుక్రవారం హైదరాబాదులోని ఆమె నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు.ఎంతోమంది అట్టడుగు వర్గాల పేద రైతుల భూములు కాలువలు నిర్మాణంలోకోల్పోయినప్పటికీ,చాలా రోజులుగా నష్టపరిహారం రాలేదని అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం దక్కడం లేదన్నారు. దీంతో ఎలాగైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ కవిత కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, తాను స్వయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నష్టపరిహారానికి సంబంధించి డబ్బులు విడుదలయ్యే ..మిగతా 2లో

# రుద్రూర్ పోలీస్ కానిస్టేబుల్ సస్పెండ్

### ఆర్మీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండు లక్షలు వసూలు

### అధిక వడ్డీ వ్యాపారుడిగా పేరు

### సస్పెండ్ చేసిన జిల్లా సీపీ సాయి చైతన్య




రుద్రూర్,(ప్రజాజ్యోతి): రుద్రూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న సిద్ధిరాం చిన్నయ్య ను సస్పెండ్ చేస్తూ నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 24 గంటల్లో మరో కానిస్టేబుల్ పై వేటుపడడం పోలీసు శాఖలో కలకలం రేపింది. నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండలం తెంబుర్తి గ్రామానికి చెందిన రావుల నాగభూషణం అనే వ్యక్తికి ఆర్మీలో ఉద్యోగం ఇప్పిస్తానని కానిస్టేబుల్ చిన్నయ్య రూ. 2లక్షలు తీసుకున్నాడు. ఇప్పటికీ ఎలాంటి ఉద్యోగం ఇప్పించకపోవడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు జిల్లా కేంద్రంలోని ఒకటవ టౌన్ లో కేసు నమోదయింది. అదేవిధంగా నిర్మల్ ఖానాపూర్ ప్రాంతాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసాలకు పాల్పడ్డాడని ఆరోపణలున్నాయి. ఇతరులకు అప్పులు ఇచ్చి 10% కన్నా ఎక్కువ వడ్డీని వసూలు చేసినట్లు ఆరోపణలు రావడంతో విచారణ జరిపించి చిన్నయ్య పై సస్పెన్షన్ వేటు వేశారు.

# తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

### ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి వినతిపత్రం అందజేసిన ఎస్ డబ్ల్యూ యు నాయకులు

### ఆర్టీసీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్న ప్రభుత్వ సలహాదారులు



కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ మే 2. శుక్రవారం ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి , ఐ.ఎన్.టి.యు.సి అనుబంధ సంస్థ ఎస్.డబ్ల్యు.యు కామారెడ్డి డిపో కమిటీ ఆధ్వర్యంలో టిజిఎస్ ఆర్టిసి ని ప్రభుత్వం లో విలీనం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఆర్టీసీ సమస్యలను పరిష్కరించే దిశగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. తదుపరి ఎస్.డబ్ల్యూ.యు కామారెడ్డి డిపో నాయకులు కే.రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేయాలని, ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్సు అమలు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిగి అన్ని బకాయిలు చెల్లించాలని, 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సిబ్బందిపై అధిక పని భారాలు తగ్గించాలని, ..మిగతా 2లో




## నకిలీ విత్తనాలతో రైతుల ఆవేదన

మొదటి పేజీ తరువాయి...

యాసంగి సీజన్‌లో పంట దిగుబడి తక్కువ రావడంతో రైతులు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆదుకోవాలని కోరుతున్నారు. నకిలీ విత్తనాల సరఫరాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, రైతులకు పరిహారం అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు షాపులను తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని కోరుతున్నారు.లిపరిష్కారం కోసం సూచనలులి 1. తనిఖీల ముమ్మరంలి: వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ మరియు సీడ్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నకిలీ విత్తనాల సరఫరాను అరికట్టాలి. 2. పరిహారం అందించాలిలి: నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించి, వారి ఆర్థిక భారాన్ని తగ్గించాలి. 3. కఠిన చర్యలులి: నకిలీ విత్తనాలు సరఫరా చేసిన వ్యాపారుల లైసెన్సులను రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 4.లిఅవగాహన కార్యక్రమాలులి: రైతులకు నాణ్యమైన విత్తనాల గుర్తింపు మరియు నకిలీ విత్తనాల గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటలు దేశానికి అన్నం పెడుతున్నాయి. వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. నకిలీ విత్తనాల సమస్యను సమూలంగా నిర్మూలించేందుకు తక్షణ చర్యలు అవసరమని రైతులు మరియు ప్రజలు కోరుతున్నారు.

## భూములకు పరిహారం ఇప్పించండి

మొదటి పేజీ తరువాయి...

విధంగా కృషి చేస్తానన్నారు. అంతే కాకుండా 22వ ప్యాకేజీ లో యాచారం వద్దనిర్మించే సబ్ స్టేషన్ భూగర్భ కాలువల నిర్మాణం నిధులు లేకనిలిచిపోయిందని, నిధులు విడుదల అయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. ఎలాగైనా సరే విధానమండలి సభ్యురాలుగా వచ్చే సమావేశంలోనైనా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు మంజూరు అయ్యేవిధంగా ప్రయత్నించాలన్నారు. దీని ద్వారా కామారెడ్డి ,ఎల్లారెడ్డి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అంది శాశ్వతంగా కరువు,దూరమవుతుందన్నారు. దీని కోసం ప్రయత్నిస్తే ఎల్లకాలం రైతు హృదయాల్లో నిలిచిపోతారని ఆమె దృష్టికి తెచ్చారు. ఎన్నో ఏళ్లుగా 22వ ప్యాకేజీలో పనులు ప్రారంభించినప్పటికీ మందకొడిగాజరుగుతున్నాయని,పనులు చేపట్టే ఏజెన్సీ నిలదీస్తే తమకు బిల్లు లేక పనులుచేయలేకపోతున్నామని సమాధానం ఇస్తున్నారన్నారు. ఎలాగైనా సరే 22 ప్యాకేజ్ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అలాగే ప్యాకేజీ పనులు ప్రారంభం కావడానికి దశలవారీగా నిధులు కేటాయించే విధంగా ప్రయత్నించాలని ఎమ్మెల్సీ కోరారు. మాజీ జెడ్పిటిసి వెంట ధర్మరావుపేట సురేష్, సాయిలు, ఎల్లయ్య తదితరులున్నారు.

# పిసిసి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 2.** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి. ఆగ్రో పరిశ్రమల రాష్ట్ర చైర్మన్ కాసుల బాలరాజ్. జిల్లా ఇన్చార్జ్ లు. సత్యనారాయణ గౌడ్. వేణుగోపాల్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. ఈరోజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచింది ప్రజలు మనల్ని నాయకులుగా ఉన్నందుకు ప్రజల సమస్యలు తీర్చడానికే ఎక్కువ సమయం ఇవ్వాలని, అప్పుడే ప్రజా నాయకులం అవుతాం తప్ప పదవుల కోసం పాకులాడితే కుదరదని అన్నారు. ఈరోజు బిఆర్ఎస్ బీజేపీ జిల్లాకు చేసిందేమీ లేదు. ఇవన్నీ మనం ప్రజలకు చెప్పాలి. నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు త్రాగు సాగు నీరు అందాలని ప్యాకేజ్ 21,22,23 ప్రాజెక్టు తీసుకువస్తే దానిని వారి స్వార్థాల కొరకు ఆపినారు. 300 కోట్లతో అయిపోయే పనిని 3000 కోట్లు పెట్టీ కాంట్రాక్టులకు ఇచ్చారు. చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టీ రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్ళాలి. ప్రజలకు సేవ చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలి. యంత్రాంగం లో జరిగే తప్పులను సరిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే అందరికీ పదవులు ఇచ్చే విధంగా కృషి చేస్తాం ఇన్ని రోజులు కార్యకర్తలు మన గెలుపు కోసం కష్టపడ్డారు ఇప్పుడు వారి రుణం తీర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది వారికోసం పనిచేసి వారిని గెలిపించి నాయకులు గా తీర్చిదిద్దుతాం. జిల్లాలో క్రమపద్ధతిలో నీళ్లు నిల్వ చేస్తూ పంటలు పండిస్తున్నాము. అందరూ పార్టీ సమావేశాలు తప్పకుండా రావాలి. ఏఐసీసీ ఆదేశాలు మేరకు గ్రామ,మండల,బ్లాక్ కమిటీలు ఏర్పాటుకు అందరూ సహకరించాలి. కార్యకర్తలకు బాధ్యతలు,పదవులు ఇవ్వడమే మా లక్ష్యం. భూ భారతీ ద్వారా రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నాము. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కమిషన్లు తిన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇళు ఇస్తుంది. ఒక్కొక నియోజకవర్గానికి 10000 ఇల్లు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధంగా ఉందని అన్నారు. మన వాళ్ళు వేరే వాళ్ళు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తాం. ఇల్లు నిర్మాణ పనులను బట్టి నిధులు మంజూరు అవుతాయి. జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమము గ్రామ గ్రామాన తీసుకు వెళ్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఇంకా గట్టిగా ప్రజల్లోకి తీసుకుపోవాలి. పార్టీ లేకుంటే కండువా లేకుంటే మనకు అవకాశం ఇచ్చేది ఎవరు. పాత కొత్త అనే తేడా ఉండకూడదు. పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మనపైన ఉంది. ఎవరైతే కింది స్థాయిలో పార్టీ జెండా మోసి బలోపేతానికి పనిచేశారో వారిని గుర్తించి వారికి పదవులు ఇస్తాం. క్రమశిక్షణ కలిగిన వారికే పార్టీ పదవులు వస్తాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి లు మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న దాన్యం కొనుగోళ్లు



**నాగిరెడ్డిపేట్,మే02(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు మండలంలో జోరుగా కొనసాగుతున్నాయి. రైతులు కష్టపడి పండించుకున్న పంటలకు భరోసాను కల్పించేందుకు ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేపడుతున్నది. రైతు కష్టానికి తగ్గట్టుగా మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తున్నదని, దళారీ వ్యవస్థను రూపుమాపే విధంగా ప్రభుత్వం నేరుగా రైతుల ద్వారా పంట కొనుగోళ్లు చేపడుతున్నది.నాగిరెడ్డిపేట్ మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జోరుగా దాన్యం సేకరిస్తున్నారు.మండలంలో తాండూర్,మాల్తుమ్మెద ప్రాథమిక సహకార సంఘాలు మరియు ఐకేపీ ఆద్వర్యంలో 24 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా తాండూరులో 52వేల 912 క్వింటాళ్ల మాల్ తుమ్మెద లో 23 వేల 862 క్వింటాళ్ల,ఐకేపీ ద్వారా 35 వేల 121 క్వింటాళ్లు కొనుగోలు చేశారు.ఇప్పటి వరకు మండలంలో 1,11,895 క్వింటాళ్ల దాన్యం సేకరించి రైస్ మిల్లర్ల కు పంపించారు.

## తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఎంటి డబ్ల్యూ యాక్టును అమలు చేయాలనీ, బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ కారణంగా నిరపారాదులైన డ్రైవర్లను శిక్షించరాదని , వారిని వైద్య పరీక్షలకు పంపాలని, మహాలక్ష్మి పథకం అమలు జరిగే తప్పులకు సిబ్బందిని అక్రమంగా శిక్షించరాదని అన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం ప్రభుత్వం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కొని ఆర్టీసీకి ఇవ్వాలని, కారుణ్య నియామకాలు రెగ్యులర్ ప్రతిపాదన కింద పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అదే బస్సుల మరియు ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లను ఇతర సిబ్బందిని ఆర్టీసీలోనికి తీసుకోవాలని 2019 సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తివేయాలని, పిఎఫ్, సిసిఎస్ నుండి యజమాన్యం వాడుకున్న డబ్బులను వాటితో సహా చెల్లించాలని, ఔట్సోర్సింగ్, కాంటాక్ట పేరు మీద పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, ఖదీర్, రాజు,సంగారెడ్డి,రాజులు, ప్రకాష్, వెంకట్ రాజం, రవిగౌడ్, రఫిక్, సిద్దిరములు,తదితరులు పాల్గొన్నారు.





## చిగురు తింటే లేదిక 'చింత'

**సేకరణ గుమ్మడి లక్ష్మీనారాయణ, జె. వి. వి**

**రామారెడ్డి మే 02 (ప్రజా జ్యోతి)** చింత చిగురు ఎక్కడైనా కనిపిస్తే అస్సలు వదలద్దు. పల్లెటూళ్లలో ఉచితంగా లభిస్తుందేమో కాని పట్టణాల్లోదీని ఖరీదు ఎక్కువ. ప్రతీ ఏటా చైత్ర, వైశాఖ మాసంలో చింత చెట్లు చిగురిస్తాయి. దీనిని ఆహారంలో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. కూర వండుకుని తిన్నా పచ్చిగా తిన్నా ఎలాగైనా సరే తినేయొచ్చు. రుచి వగరు, పులుపుగా ఉంటుంది. చింత చిగురులో డైటరీ ఫైబర్(పీచు పదార్థం) పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన ఆక్సేటివ్‌గా పని చేస్తుంది. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటంతో చింతచిగురు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఈ చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతునొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్‌ఫ్లేమటరీ గుణాలు చింత చిగురులో ఉండటమే ఇందుకు కారణం. కడుపులో నులి పురుగుల సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు చింత చిగురుతో చేసిన వంటలు తినిపిస్తే ఫలితం ఉంటుంది. జీర్ణాశయ సంబంధ సమస్యలను తొలిగించడంలో చింత చిగురు బాగా ఉపయోగపడుతుంది. ఈ చిగురులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను పటిష్ఠపరుస్తాయి. చింత చిగురు ముఖ్యంగా పోషకాలు కలిగిన ఆహారంగా, ఔషధంగా ఉపయోగ పడుతుంది. చింత చిగురును కూరగా, పచ్చడిగా చేసుకోవచ్చు. ఇంకా చిగురులో ఎండు చాపలు, రొయ్యలు, బొమ్మిడీలు కలిపి వండుకుంటే కూర రుచిగా ఉంటుంది. తరచూ చింత చిగురును తింటే ఎముకలు ధృడత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్‌తో బాధపడేవారు చింత చిగురును తమ ఆహారంలో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. గుండె జబ్బులను చింత చిగురు దరిచేరనీయదు. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందించడమే గాక, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింత చిగురును ముద్దగా చేసి కీళ్ళపై ఉంచితే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. కాబట్టి అందరూ ఆస్వాదించండి.



## ఆలూర్ ఎస్సెస్సీ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు

### అందజేసిన ఆలూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్

**నిజామాబాదు జిల్లా ప్రజాజ్యోతి న్యూస్** ఆలూరు మండలంలో ఇటీవల విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాల్లో అగ్రస్థానాల్లో నిలిచిన విద్యార్థులు సుప్రియ, ధనిక్, సంజన, హర్షిత, రజిని మండల టాపర్లుగా రాణించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్ విద్యార్థులకు సన్మానించి ప్రతి ఒక్కరికి నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ముక్కెర విజయ్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్‌ను వెలుగుల్లోకి తీసుకురావాలి. వారికి అవసరమైన సహాయం చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంఈఓ నరేందర్, ఆర్ఐ రేణుక, విడిసి అధ్యక్షుడు బార్ల ముత్యం, సంజీవ్, టాపర్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ముత్యాల సునీల్ కుమార్ సహాయంతో ఇండియాకు తిరిగి వచ్చినా లింగారెడ్డి

**బాల్కొండ ఆర్ సి మే 2 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన పాట్కూరి లింగారెడ్డి గత ఏడాది కాలంగా మలేషియాలో చిక్కుకుపోయాడు. జీవనోపాధి కోసం అతను మలేషియాకు వెళ్లాడు, కానీ గల్ఫ్ ఏజెంట్లు మరియు మధ్యవర్తులచే మోసపోయాడు. చట్టవిరుద్ధమైన ఇమిగ్రాంట్ కావడంతో అతను మలేషియాలో చాలా బాధాకరమైన పరిస్థితులను ఎదుర్కొన్నాడు, ఇంతలో దురదృష్టవశాత్తు మలేషియాలో బస్సు ప్రమాదంలో గాయపడి మంచం పట్టాడు. ఆనారోగ్యం మరియు ఆర్థిక సమస్యల కారణంగా అతను మలేషియా నుండి ఇంటికి చేరుకోలేకపోయాడు. లింగారెడ్డి క్షేమంగా తిరిగిరావాలని వారి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్తించగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు మలేషియాలోని %××ఎజ% కి పంపారు. దీనితో అతను ఇండియా తిరిగిరావడానికి అక్కడి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. లింగారెడ్డి ఇంటికి తిరిగిరావడానికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ విమాన టిక్కెట్ అందించారు. ప్రస్తుతం ఆయన స్వగ్రామం చేరుకున్నారు. లింగారెడ్డి కుటుంబ సభ్యులు తమకు అన్ని విధాలుగా సహకరించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధి హామీ కూలీల డబ్బులు తీసుకోవడం అవాస్తవం






### జోగు నవీన్

**కామారెడ్డి ప్రతినిధి ప్రజా జ్యోతి (మే 02)** రామారెడ్డి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల పనులలో భాగంగా చెరువులో పని చేస్తుండగా గతంలో ఎప్పుడో పూడ్చిపెట్టిన శవం బయటపడింది. ఆ శవాన్ని అక్కడికక్కడే అక్కడున్న ఉపాధి కూలీలు యధావిధిగా పూడ్చి పెట్టడం జరిగింది. అంతేగాక చనిపోయిన వారిని చెరువులలో లేదా స్మశాన వాటికలో పూడ్చి పెడతారు. లేదా కాల్చివేస్తారు. ఇది మన సనాతన సాంప్రదాయం అలాంటిది. ఎప్పుడో గతంలో పూడ్చిన శవాన్ని గుర్తించలేక ఉపాధి హామీ కూలీలు రోజువారి పనిలో భాగంగా తమ పని తాము చేసుకుంటూ గుంతలు తీయగా జరిగిన విషయం. మేటు గా పనిచేస్తున్న వ్యక్తిపై అబాండం వేయడం అమానుషమని కొందరు కూలీలు తమ అభిప్రాయాన్ని తెలిపారు. బాధ్యతాయుతంగా పనిచేస్తున్న జోగు నవీన్ ఉపాధి కూలీల నుండి డబ్బులు వసూలు చేస్తుండు అనే విషయం అవాస్తవం ఈ విషయాన్ని ఉపాధి హామీ కూలీల తరఫున ఖండిస్తున్నామని అన్నారు. జోగు నవీన్ మాట్లాడుతూ ఈ యొక్క విషయంపై ఉన్నత అధికారులు నాపై అదేవిధంగా కూలీల వివరణ తీసుకోవడంలో విచారణ చేయడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నాను అని జోగు నవీన్, అదేవిధంగా ఉపాధి హామీ కూలీలు కూడా తెలపడం జరిగింది.

## ఉన్నత ప్రతిభ చాటిన మైనారిటీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్



**బాల్కొండ ఆర్ సి మే 2 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బాల్కొండ బాయ్స్ 1, భీంగల్ నందు పదవ తరగతి విద్యార్థులు కనబరిచిన ఉన్నత ప్రతిభకై మొదటి ఐదు ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. పాఠశాలలో మొత్తం 27 మంది విద్యార్థులలో 12 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు. మొదటి ఐదు ర్యాంకులు సాధించిన సాయి విఘ్నేష్ (555/600), విశాల్ రాజ్ (548/600), సాయి వంశి (538/600), అబు హురేరా (530/600) వరుణ్ (530/600) లను తల్లిదండ్రుల సమక్షంలో ప్రిన్సిపల్ ఈవి సాయి చైతన్య మరియు పాఠశాల సిబ్బంది క్రాంతి కుమార్, ప్రభాకర్, సంతోష్ కుమార్, అతిక్, అలీ, శ్రీనివాస్ గౌడ్, గజా నంద్ మరియు సుమలత సత్కరించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలకు సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా పాఠశాల నందు 100% ఉత్తీర్ణత పొందుతూ ప్రతి సంవత్సరం మెరుగుపడుతూ పిల్లల్లో అభివృద్ధిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాల అత్యధిక మార్కులతో పాటు 100% ఉత్తీర్ణత సాధిస్తుంది.



## చీకటైతే చాలు కరెంటు కష్టాలు

### అందుబాటులో లేని విద్యుత్ శాఖ అధికారులు.

### ఇబ్బందులు ఎదురకొంటున్న గ్రామస్తులు.

**రెంజల్, మే 02(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో చీకటైతే చాలు కరెంటు కష్టాలు మొదలవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చీకటైతే చాలు తమ గ్రామంలో కరెంటు గంటల తరబడి పోతుందని విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు అందుబాటులో లేకపోవడం గమనిగ్రాహం అని ఇప్పటికైనా ఈ సమస్య కు తగిన పరిష్కారం చెయ్యాలని గ్రామస్తులు వాపోతున్నారు.



## 'పది' టాపర్లకు సన్మానం

**రుద్రూర్,(ప్రజాజ్యోతి):** పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన రుద్రూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాల విద్యార్థిని అమూల్య, ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని రేష్మ మహిన్ లను రైడ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బద్దం సంజీవరెడ్డి, రైడ్స్ అధ్యక్షులు కర్రోళ్ళ కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పార్వతీ శేఖర్, కోశాధికారి చిదుర మహిపాల్, ఉపాధ్యక్షులు నూతిపల్లి బాలరాజ్, తమ్మల శివకుమార్, సమాచార కార్యదర్శి కౌలాస్ గంగాధర్, కార్యవర్గ సభ్యులు హుస్సేన్, ప్రవీణ్, ఇమ్రాన్, పార్వతి రవి పాల్గొన్నారు.

## ఐకెపి కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

**రెంజల్, మే 02(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం రోజున సర్వసభ్య సమావేశం ఏపీఎం చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెంజల్ మండలంలోని అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి బోర్డు ఆఫ్ డైరెక్టర్లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా ప్రమీల, ఉపాధ్యక్షులుగా నాగమణి కార్యదర్శిగా సావిత్రి, సహకార్యదర్శిగా సుచరిత, కోశాధికారిగా సునీత ఎన్నోకోబడ్డారు. ఈ కార్యక్రమం లో ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్: ఎస్పీ ప్రెస్ మీట్

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 2** కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నరసన్నపల్లి గ్రామంలో ఓ వివాహిత వ్యవసాయ భూమిలో అనుమదాస్పద స్థితిలో చనిపోయింది సమాచారం తెలుసుకున్న దేవునిపల్లి ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలు చిదుర కవితను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కామారెడ్డి ఏ ఎస్ పి పర్యవేక్షణలో ఒక బృందం గా ఏర్పడి సీసీ కెమెరాల ద్వారా మరియు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పాత నేరస్థుడైన మహేష్ పైన అనుమానం కలిగి పట్టుకొని అరెస్టు చేసి విచరించారు. దాంతో నిందితుడైన మహేష్ ఇదివరకే బిక్కనూర్ పోలీస్ స్టేషన్లో మర్డర్ కేసులో కేసు నమోదు కాగా అట్టి కేసు విషయంలో మేలుకొరకై మృతురాలు చిదుర కవిత వద్ద లక్ష రూపాయలు అప్పు అప్పు తీసుకున్నాడు. తిరిగి కవిత లక్ష రూపాయలు ఇవ్వాలంటూ అడగడంతో మృతురాలు కవితని చంపేస్తే అట్టి డబ్బులు కట్టవలసిన అవసరం ఉండదని భావించిన నిందితుడు మహేష్ కవిత తన వ్యవసాయ భూ వద్దగా పనిచేస్తుండగా అక్కడికి వెళ్లిన మహేష్ ఆమెను నమ్మించి వ్యవసాయ భూముల వద్ద పథకం ప్రకారం భూమి వద్దకు రాగానే మృతురాలు కవిత ముక్కుపై బలంగా గుద్దగా క్రిందపడిపోయింది. అనంతరం ఆమె చీర కొంగుతో ఉరిపెట్టి ఊపిరి ఆడకుండా చేసి ఆమెను చంపి ఆమెతో ఉన్న బంగారు కమ్మలు, మాటీలు, వంక ఉంగరం, మరియు ఆమె మొబైల్





ఫోన్ దొంగలించి ఎవరికి అనుమానం రాకుండా అక్కడి నుండి పారిపోయాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసు దర్యాప్తును 48 గంటల్లోపు చేదించిన కామారెడ్డి రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రాజు, క్రైమ్ టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.



## మర్యాదపూర్వకంగా కలిసినా ముప్కాల్ 'శుక్రవారం దేవుని' గుడి ఆలయ కమిటీ

**బాల్కొండ ఆర్ సి మే 2 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల్ తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ గారిని ఈ రోజు సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి 'శుక్రవారం దేవుని' గుడి (ముప్కాల్) ఆలయ ఉత్సవాల్లో పాల్గొనాలని దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానం అందించడం జరిగిందిలి.. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ యాదవ్, కంచు గంగాధర్, కట్ట సాయన్న, కట్ట గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, గోపి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



## దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారిని

**నిజాంసాగర్ మే 2 ప్రజా జ్యోతి** రైతు పండించిన పంటను దళారులకు అమ్మవద్దని ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు పండించిన ధాన్యాన్ని తరలించాలని మహమ్మద్ నగర్ మండల వ్యవసాయ శాఖ అధికారిణి నవ్య అన్నారు. మహమ్మద్ నగర్ మండలంలోని గున్కుల్ సొసైటీ పరిధిలోని నర్వ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం నిల్వలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం ఉంటేనే ధాన్యాన్ని తూకాలు వేస్తారని స్పష్టం చేశారు. ఆమె వెంట ఏఈవో మధు, రైతులు దుర్గా ప్రసాద్, బాలరాజ్, గణేష్, కేంద్రం నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితా ప్రదర్శన

**నిజాంసాగర్ మే 2 ప్రజాజ్యోతి** నిజాంసాగర్ మండలంలోని వెల్గనూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాసాగర్ పంచాయతి కార్యాలయంలో శుక్రవారం పబ్లిష్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కలిపిస్తామని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కరోబార్ భీమయ్య, యూత్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, విఠల్, విజయ్, తదితరులు ఉన్నారు.



## శివాయిపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**రాజంపేట, మే 2 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని శివాయిపల్లి గ్రామంలో శుక్రవారం వినాయక యూత్ అసోసియేషన్ మరియు మాల సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు సమాజంలో సమానత్వం మరియు న్యాయం కోసం పోరాడిన గొప్ప సందేశం. ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శాలను అలవరచుకొని, సమాజ హితం కోసం కృషి చేయాలి, అని సూచించారు. కార్యక్రమంలో వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కంకణాల బాల నర్స్, ఉపాధ్యక్షులు కంకణాల మైపాల్, క్యాషియర్ నర్మల ఉదయ్, కోశాధికారి కంకణాల ప్రభాకర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కంకణాల రమేష్, కంకణాల సిద్ధ రాములు, బిజెపి స్వామి పంబల తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ హాజీ రిమాండ్‌కు తరలింపు



**రాజంపేట మే 2 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని నడిమి తండా గ్రామంలో గత నెలలో జరిగిన వర్గాల మధ్య గొడవలకు సంబంధించి మాజీ ఎంపీటీసీ హాజీపై కేసులు నమోదయ్యాయి. గ్రామంలో విభిన్న వర్గాల మధ్య ఘర్షణలకు ప్రేరేపించినందుకు, అలాగే గొడవలపై కేసులు పెట్టిన వారిపై దాడి చేసిన ఆరోపణలపై హాజీని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేయగా, గ్రామంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు గతంలో పలుమార్లు హెచ్చరికలు జారీ చేసి, కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. అయినప్పటికీ, హాజీతో సహా కొందరు వ్యక్తులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సందర్భంగా స్థానిక సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) పుష్పరాజ్ మాట్లాడుతూ, గ్రామంలో శాంతిని భగ్నం చేసే వారిని ఉపేక్షించము. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ప్రతి ఒక్కరికీ కఠిన శిక్ష తప్పదు. గ్రామ ప్రజలు శాంతియుతంగా జీవించేలా చర్యలు తీసుకుంటాము, అని హెచ్చరించారు. పోలీసులు గ్రామంలో ఉద్రిక్తతను అదుపు చేసేందుకు అదనపు బలగాలను మోహరించారు. స్థానికులు శాంతియుత వాతావరణాన్ని కొనసాగించాలని, ఎలాంటి అల్లర్లకు పాల్పడవద్దని అధికారులు కోరారు. ఈ ఘటనపై మరింత విచారణ జరుగుతోంది.

## పదవ తరగతి లో భవిత హై స్కూల్ విజయకేతనం

**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి మే 2** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భవిత హై స్కూల్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆ యొక్క పాఠశాలకు 10వ తరగతి మార్కుల జాబితా గురువారం వెలువడటంతో ఆ పాఠశాల విజయకేతనాన్ని వ్యక్తం చేసింది. 2025 సంవత్సరం గాను 100% మార్కులతో విజయాన్ని సాధించామని తెలిపారు. ఈ యొక్క హై స్కూల్ లో విజయం సాధించడంలో పూర్తిగా పదో తరగతిలో 600 మార్కులకు గాను విజయాన్ని సాధించిన విద్యార్థులు ఈ విధంగా మార్కులు సాధించడమే కాకుండా ,23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 500 పైగా మార్కులు 18 మంది సాధించడం గర్వకారణం అని ఆ యొక్క పాఠశాల కరెస్పాపెండెంట్ ఐ. రాజశేఖర్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క పాఠశాలలో 100% మార్కులతో 10వ తరగతి విద్యార్థులు ప్రతిభాను సాధించారని పాఠశాల యాజమాన్యం, పాఠశాల సిబ్బంది. పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.